# మనిషికీ మనిషికీ నడుమ...

తాయారు గడపలో కాలుపెట్టటం, మంగపతి తన గది తలుపులు బిగించి తాళం వేయటం ఒకేసారి జరిగినయి.

మంగపతిని తాయారూ, తాయారును మంగపతీ చూచుకున్నారు.

"చూశావా! ఇంకొక్క నిముషం ఆలస్యమయినట్లయితే ఇంకా పదిహేను రోజులదాకా నేను కనబడి వుండేవాడినే కాదు!" అన్నాడు కాంతివంత మయిన కళ్ళతో తాయారునుచూస్తూ

తాయారు కలవరపడింది అతడి కాళ్ళ దగ్గరున్న సూట్కేసు, దాని పక్కగా వున్న బెడ్డింగ్ అతడి మాటలకు వత్తాసు పలుకుతున్నాయి ఒక చేత్తో అతడు వ్రేలాడుతున్న తాళాన్ని సరిగ్గా పడిందా లేదా అన్నట్లుగా ఇంకా లాగుతూనే వున్నాడు

"ఏం అంత అర్జంటు? ఎక్కడి దాకా ప్రయాణం?" అన్నది ఆదుర్దాగా చాలా దగ్గిరగా వచ్చి

బయట వెలుగును చీకటి చుట్టేసింది మునిసిపల్ దీపాలు అప్పుడప్పుడే ప్రాణాన్ని పోసుకుంటున్నాయి, ఇంకా గంటకు గాని బయిట పడని చంద్రుడి కోసరం నక్షత్రాలు కళ్ల ఇంతవి చేసుకొని తొంగి తొంగి చూస్తున్నాయి

"నాకెవ్వరున్నారని ఎక్కడికి వెళతాను? పెళ్లాం లాంటి ఆఫీసున్నది దాని పని మీదే చాలా అర్జంటు! అయినా ఇవాళ ఇంత ఆలస్యమయిందేం?"

సుభద్ర మీద కోపమొచ్చింది తాయారుకు

ఇంకా నయం, మంగపతి అన్నట్లుగా ఇంకో నిముషం ఆలస్య మయినట్లయితే నిజంగా పదిహేను రోజుల వరకూ అతడిని చూడగలిగేది గాదు

సుభద్ర ఇంటివైపు చూస్తూ తల ఎగరేసింది—తన రాకలో ఆలశ్యానికి ఆమే కారణం అన్నట్లుగా

మంగపతి కళ్ళు చికిలించి నవ్వాడు! "అంటే సుభద్ర నిన్ను రోడ్ల మీద చాలా

దూరం తిప్పిందన్న మాట!''

తాయారు మంగపతి మొఖంలోకి కోపంగా చూచింది

'ఏదో చీరెలు కొనుక్కోవాలం'టేను-' నసిగింది సుభద్రతో తను తిరుగుతున్నదని మంగపతి అనుకోవటం మనస్సుకు నచ్చలేదు మరో అడుగు ముందుకు వేసింది ''ఇప్పుడే వెళ్లాలా?--భోజనం?''

''మా అత్తగారి ఇళ్ళన్నీ ఏమవుతాయి? ఎక్కడయితే నేం కాళ్ళు కడుక్కోవటానిక్కి నీళ్ళిచ్చి కావాల్సినవన్నీ వడ్డించేటందుకు రెడీగా వుంటారు!''

''తాయారూ! మాట!'' లోపలనుంచి సన్నని కంఠం వినబడింది

'ఒక్క క్షణం'' తాయారు లోపలకు వెళ్ళింది

తాయారు విధవ అప్పగారు కర్టెన్ వెనకాల నిలబడి వున్నది, ''వంటయింది భోజనం చేసి వెళ్ళమన రాదూ!'' అన్నది

తాయారు అక్కకు సమాధానం చెప్పకుండానే, వెనక్కు తిరిగి వస్తూ, ''రైలు ఎన్నింటికి?'' అన్నది మంగపతి వంక చూస్తూ

''ఇంకో గంటకు?''

''అయితే భోజనం చేసేయండి అంతా రెడీ!''

''థాంక్యూ సార్ అదేం లాభం లేదు!''

''ఏంవో పాపం!''

''అది అంతే సార్!''



''అయితే ఒక్క క్షణం మొఖం కడుక్కొని నేనూ వచ్చేస్తాను వెళ్దాం!''

''గుడ్ ఫైవ్ మినిట్స్ టైం యిస్తున్నాను!''

తాయారు హడావుడిగా లోపలికి పరుగెత్తింది గిరుక్కున మళ్ళీ బయటకువచ్చి, ''అలాగే మీ తలుపు దగ్గిరే నిలబడితే జీతమెవరైనా ఇస్తారనుకుంటున్నారేమో అదేం

లేదు  కాసేపు ఆ కుర్చీలో కూర్చోండి!" అంటూనే లోపలకు మాయమయింది

మంగపతి నవ్వుకుంటూ వెళ్ళి కుర్చీలో కూర్చొని అలాగే వెళుతున్న తాయారు వంక ఆప్యాయంగా చూడసాగాడు—తానెంత అదృష్టవంతుడు కాకపోతే ఎవ్వరూ లేని తనకు తాయారు పక్క భాగంలో అద్దెకు దొరుకుతుంది? అందునా తాయారు తనదవుతోంది?

తాయారు మొఖం తుడుచుకుంటూ చేతిలో బజ్జీల ప్లేటుతో బయటకు వచ్చింది కుర్చీలో కూర్చొని ఏదో పాత పేపరు తిరగేస్తున్న మంగపతి దగ్గరికి వచ్చి పేపరు మీదుగా ప్లేటుంచుతూ, "ప్లీజ్!" అన్నది

తలెత్తి తాయారు మొఖంలోకి చూచాడు మంగపతి

"ప్లీజ్!" మళ్లా అన్నది

ఎదురింటి కిటికీ తలుపు చప్పుడవ్వటంతో ఇద్దరి దృష్టి అటే పడింది సుభద్ర కిటికీ దగ్గర నిల్చొని వున్నది ఒంటి మీద తెలివి లేనట్లుగా పమిట జారిపోతోన్నది

మంగపతి మొఖం తిప్పుకొని తాయారు మొఖంలోకి చూచాడు

తాయారు చిరాగ్గా మొఖం పెట్టి, 'వెకిలి మనిషి!' అన్నది

మంగపతి నవ్వాడు

"ఊఁ వెంటనే తినేశేయాలి!"

"నీకు!"

"యిద్దరికీ!" అన్నది చిన్నగా, మురిపెంగా

"గుడ్ "

"తాయారూ!" లోపల నుంచి వచ్చిన విధవప్పగారి పిలుపుకు ఆమె తన మాట ఎక్కడ విన్నదో అన్నంత భయంగా తల తిప్పి లోపలికి వెళ్ళి, ఆమె యిచ్చిన మరో ప్లేటు, మంచినీళ్ళ గ్లాసు తీసుకొని బయటకు వచ్చింది

నీళ్ళ గ్లాసు టేబుల్ మీద పెడుతూ, అంత అర్జంటుగా బయల్దేరుతున్నారేం?" అడిగింది

"అక్కడాఫీసులో కొంపలంటుకున్నయ్యటగాని ట్రైన్ టైం అయింది త్వరగా తెముయి!" అన్నాడు

ఇద్దరూ రోడ్డు మీదకు వచ్చేటప్పటికి చీకటి చాలా అలుముకుంది యిద్దరూ చెరో రిక్షాలో ఎక్కి స్టేషన్‌కు వెళ్లారు కాని, అక్కడకు వెళ్ళిన రెండు నిముషాల్లోనే తెలిసింది—'తను వెళ్ళవలసిన రైలు అరవై నిముషాలు లేటు!' అని

"ఇప్పుడేం చేద్దాం?" అన్నాడు గూడ లెగరేస్తూ మంగపతి "పోనీయ్ ఏదైనా హోటల్‌కు వెళ్దాం పద పెట్టి బెడ్డింగ్ క్లోక్ రూంలో పారేస్తాను!"

"యస్ ప్లీజ్!"

"గూడ్ "

ఇద్దరూ చెట్టాపట్టాలేసుకు నడుస్తున్నట్లుగా బయిటకు వచ్చారు

"సుభద్రను గూడా తీసుకువస్తే బాగుండేది-కాలక్షేపానికి!" కవ్విస్తున్నట్లుగా అన్నాడు మంగపతి



తాయారు కోపంగాచూస్తూ. "మరో సారి నాఎదుట ఋభద్ర ప్రసక్తి తీసుకు వస్తే బాగుండదు." అన్నది

మంగపతి హాయిగా నవ్వాడు "ఇప్పటి దాకా ఆవిడతో రోడ్లు సర్వేచేస్తే ఏ(వీ లేదన్నమాట."

"నేనేం రోడ్లు సర్వే చేయలేదు ఎంత వెధవ మనిషయినా కొలీగ్ ఎదు రింట్లో వుంటున్నది చీర కొనుక్కుంటా నంటే తోడువెళ్ళాను!" అన్నది బుంగ మూతిపెట్టి

"ఇది తెలుసా నీకు నిన్న వాళ్ళా యన వచ్చాడు!"

"మీకెలా తెలిసింది?"

"రాత్రి ఎవ్వరినో బయటకునెట్టి తలు పేస్తుంటేను-ఎవ్వరా అని ఆరాతీశాను చివరికి తేలింది అతగాడు ఆవిడగారి మెళ్లో మంగళసూత్రం కట్టిన మొగుడని!"

అన్నాడు పెద్దగా నవ్వుతూ

తాయారూ నవ్వును ఆపుకుంటోంది

"మీకెందుకు ఆవిడమీద అంత శ్రద్ధ!"

"రోడ్డుమీద తరొంచుకు పోతున్నా పిలుస్తుండే కవ్విస్తుండే చచ్చేదా?" అన్నాడు అమాయకంగా మొఖంపెట్టి

"అయ్యో! పాపం!" అన్నది మురి పెంగా మంగపతి మొఖంలోకి చూస్తూ

ఇద్దరూ హోటల్లో ఫ్యామిలీ రూంలోకి వెళ్ళి కూర్చున్నారు

"భోజనం చేద్దాం."

"మాయింట్లో భోజనంకంటే గూడా బాగుంటుందనా ఇక్కడకు లాక్కు వచ్చారు!"

"మనం యిద్దరం కలసి భోజనంచేసి చాలా రోజులయింది ప్లీజ్!"

కళ్లు సగం మూసుకుంటూ. "మీకోరిక ఈడేర్చబోతున్నాం!" అన్నది తాయారు.

"గూడ్ "

సప్లయర్‌కు రెండు భోజనాలు చెప్పాడు. అతడు అటు వెళ్ళగానే.

"ఇప్పుడే గదా టిఫిన్ తిన్నది ఒక భోజనం సరిపోదా?" అన్నది—ఎగతాళిగా

"తొందరపడబోకు ఇద్దరం కలిసి భోజనంచేసే రోజులు ముందున్నయి!" అన్నాడు చెవి పట్టుకుంటూ

తాయారు మొఖం సిగ్గుతో ఎర్రబడింది

"ఆఁహాఁ పాపం, ఆశ!"

"ఆశ ఏం నిజమే!"

"మా పెద్దవాళ్ళ పర్మిషన్ తీసుకోవా లండీ సార్!"

"గూడ్ మీఅక్కగారు నాకెప్పుడో గ్రీన్ సిగ్నెల్ ఇచ్చేశారు!"

"పాపం ఈగూడ్‌గారు ఆమెగ్గారికి కాకాపడుతున్నారా ఏం?"

"ఎబ్బే సుభద్ర ద్వారా ప్రయత్ని స్తున్నాను!"

"ఛ! మరోసారి దాని మాట ఎత్తొ ద్దన్నానా!"

"ఇంటెదురు మనిషి బయిటకాలు పెట్టటం ఆలశ్యం లక్ష్మీదేవిలా ఎదురుగ్గా నవ్వుతూ నిలబడుతుంది!" అన్నాడు

"పోలిక్కు ఇంకెవ్వరూ దొరక లేదా?"

"సబ్జక్టు మారుస్తున్నావ్!"

ఒక్క క్షణమాగింది "మిమ్మల్ని పెళ్లాడితే మాత్రం మిమ్మల్ని ఆసుభద్ర వదల్దని నమ్మక మేఁవిటి?"

"ఇలాగే అంటుండు ఆసుభద్రతోనే ఏక్షణానో లేచిపోతాను!" అన్నాడు పెద్దగా నవ్వుతూ

"ఛ! సిగ్గులేకపోతే సరి!"

భోజనంచేసి బయటకు వచ్చేటప్పటికి ఇద్దరికీ నవ్వులతోటే ముప్పాతిక భాగం కడుపు నిండిపోయింది

రైలెక్కేం తరువాత—"ప్రతిరోజూ ఓ ఉత్తరం వ్రాయాలి మాష్టారూ!"- చేతిలో చేయి వేయించుకొని మరీ ఇంటికి వచ్చింది

అప్పటికే తొమ్మిదిగంట లయింది ఆకాశం మబ్బును కప్పుకొని నల్లబడి పోయింది గాలి చల్లబడి మీది మీదికి వస్తోంది మసక మసకగావున్న దీపాల వెలుగు నడుమగా తాయారు ఇంటి ముందు రిక్షా దిగింది

ఇంకా ఎదురింటి సుభద్ర ఇంట్లో లైటు వెలుగుతునే వున్నది ఒక్కక్షణం ఆలైటు వెలుగుతున్న గది వంక అస హ్యంగా చూచి "ఛీ పాడుమనిషి" అన్న ట్లుగా మొఖం అసహ్యంగాపెట్టి తన గడ పలో కాలుపెట్టింది

గేటును తీసుకొని లోపలికివెళ్ళి గేటు మూసి ఘడియవేసింది ఇంకా తన అక్క గదిలో దీపం వెలుగుతునే వున్నది

"చదువుకుంటున్నదల్లేవున్నది" అను కుంటూ వెళ్ళి తలుపుమీదగా చిన్నగా కొట్టింది

తలుపుతీసిన అక్కను చూస్తూనే

ఉలిక్కిపడింది తాయారు

కలవరపడుతూ, "అక్కయ్యా!" అన్నది

తాయారు చటుక్కున వెనక్కి తిరిగింది ఆమె పెట్టుకున్న కుంకుమబొట్టు ఆమె ముఖాన్ని అయస్కాంతంలా భూమి మీదకు లాగుతోంది ఆమె పెట్టుకున్న మల్లెపూలు ఆమె తలమీద పెద్ద బండలా ఆమెను క్రిందకు కృంగదీస్తున్నాయి ఆమె కట్టుకున్న పెద్దంచు పట్టుచీరె సమాధిమీద కప్పిన జలతారు గుడ్డలావున్నది

ఆమెను విచిత్రంగా కళ్ళు పెద్దవి చేసుకుచూస్తూ "అక్కయ్యా!" అన్నది

అక్కయ్య తల అడ్డంగా అటూ యిటూ ఊపింది "ఇవాళ ఇవాళ మా వివాహం అయిన రోజు తాయారు!" అన్నది ఇక నోట్లోనుంచి మాట ఊడి పడలేనట్లుగా గొంతు బిగుసుకుపోయింది

ఆమె దుఃఖాన్ని, గతాన్ని మర్చిపోలేనట్లుగా—తనకు జీవనాధారమయిన కుట్టు ౹షన్ మీదపడి—వెక్కి వెక్కి ఏడ్వసాగింది

* * *

"తాయారూ! మీపక్కగదిలో మాష్టారు నబడటంలేదేం రెండు రోజులబట్టీ!" అడి ింది సుభద్ర మూడో రోజు మధ్యాహ్నం ంచ్ టైంలో

"ఎందుకు!"

"కొరుక్కు తిననన్లే గాని బాగుం ాడు గదూ పెళ్ళిచేసుకుంటారా?"

"అనుకుంటున్నాం!" అన్నది తాయారు కళ్ళముందు మంగపతి నవ్వుతూ నిల బడ్డాడు తరువాత అతడి అందానికి సుభద్రమాటలు దిష్టి తగులుతయ్యేమో ననిపించగా ఒక్కక్షణం చికాగ్గా సుభద్ర మొఖంలోకి చూచింది.

"పోస్ట్!' ప్యూన్ ట్రేలో ఒక కట్ట ఉత్తరాలుపడేసి వెళ్ళిపోయాడు

తాయారు ట్రే దగ్గరికి ఒక్కదూకు దూకింది ఇవ్వాళ మంగపతి దగ్గర నుండి ఉత్తరం రావాలి·

వచ్చితీరాలి!

ఓహ్ మొత్తానికి ఓ ఉత్తరం వచ్చింది ఇంకెవరు, మంగపతే రాసుండాలి!

గబగబా సీటుదగ్గరకు పరుగెత్తుకువెళ్ళి కుర్చీలో కూర్చుంటూ కవరు చించింది

"మేడమ్!

నన్ను మన్నించాలి ఇలాంటి పని నేను చేయవలసి వస్తుందని కలలోగూడా అనుకోలేదు

నేను మంగపతి మిత్రుణ్ణి ఆయన చేస్తున్న డిపార్టుమెంట్‌లోనే పని చేస్తున్నాను నిన్న ఓ ఘోరం జరిగింది రోడ్డు మీద పక్కపక్కగా మేమిద్దరం నడుస్తున్నాం, అనుకోకుండా ఓలారీ మంగపతిని గుద్దింది ఆయనకు బాగా దెబ్బలు తగిలినయి ఒక కాలుగూడా పోయినట్లే మీకు తెలియబరచమని మంగపతి చెబితేనే మీకీ జాబు రాసునాను ఆయన

ప్రస్తుతం ఇక్కడ ఆసుపత్రిలో నే వున్నారు మీరు వీలయినంత త్వరలో వస్తే మంచిది

మీకు ఇలాంటి దుర్వార్తను తెలియ చేస్తున్నందుకు మన్నించమని ప్రార్థిస్తూ

—రామారావ్ ''

''మైగాడ్!'' కుర్చీలో వెనక్కు వాలి పోయింది తాయారు

*   *   *

తాయారు ఒక్క గంటలోనే యిరవై ఒక్కరోజులు మంచమెక్కిన టైఫాయిడ్ రోగిలా నీరసించిపోయింది

ఇదెక్కడి నిజం?

ఆఫీసులో ఆ ఉత్తరం చూచిన తరువాత ఒక్కక్షణం గూడా కూర్చోలేక పోయింది

''ఏంవైంది ఏంవైంది?'' అంటున్న సుభద్రకు ఒక్క గుక్కలో సంగతంతా చెప్పి సగం రోజుకు లీవులెటర్ రాసి సెక్షన్ హెడ్ టేబుల్ మీద పారేసి వాకిట్లోకి వచ్చి రిక్షాలో కూలబడింది

రిక్షాలో ఆమె ఇంటికి ఎలా వచ్చిందో ఆమెక్కే తెలియదు రిక్షా దిగి మెట్లెక్కి ఇంట్లోకి ఎలా వెళ్ళిందో ఆమెకు తెలియదు తలుపులు తట్టడం తెలియదు తలుపులు తీసిన అక్కయ్యను చూస్తూనే, ''అక్కయ్యా!'' అని బావురుమంటూ మీదకు వాలిపోయింది

''ఏంవైంది?''అన్నది కలవరపడుతూ తాయారు ఏడుస్తూనే చేతిలోని కవరు ఆమెకు ఇచ్చింది

తాయారు మంచం మీద గుడ్డల కుప్పలా కూలబడి పోయింది ఆమె వెక్కి వెక్కి ఏడుస్తోంది ఆమె తల ఆ నిజాన్ని భరించ లేనట్లుగా అటూ యిటూ వూగిపోతోంది

అనూరాధకు ఆ ఉత్తరం చదవగానే అంతా అయోమయ మయిపోయింది! ఏదో తెలియని పెనుభూతం ఆ యింటిని చుట్టి వేసినట్లనిపించగా భయంతో బిగుసుకు పోయి నిల్చున్నది

'ఇదెక్కడి ఘోరం—చక్కగా నవ్వు కుంటూ ఊరు వెళ్ళిన వాడికి శాపంలా ఇదేంవిటి?'

చెల్లెలు మొఖంలోకి భయం భయంగా చూడసాగింది దిగులుగా చూడసాగింది

ఇంకా తాయారు మెలికలు తిరిగిపోతూ మంచం మీద దొర్లుతునే వున్నది ఆమె బెక్కుతోంది

అనూరాధ ఆ యింటికి పెద్ద దానిలా తాయారుకు దారి చూపే దానిలా—ఆమె భుజం మీద చేయి వేసింది ఎగసెగసి పడుతున్న ఆమె గుండెలను ఓదారుస్తున్నట్లుగా చేత్తో రుద్దసాగింది

''చెల్లీ!'' అన్నది ఆమె కంఠము రుద్ధమయింది దీర్ఘ నిశ్వాసం విడిచి నీరసంగా చెల్లెలు వైపు చూడసాగింది

''చెల్లీ!''

''అక్కయ్యా''

ఒక్క క్షణమాగి, "నా జీవితం ఎలా అర్ధాంతరంగా ఆరి పోయిందో నాకు తెలుసు నీకు తెలుసు, నలుగురికీ తెలుసు ఈనాడు ఒకనాటి ఆశలూ, కోరికలూ, ఆలోచనలూ అన్నీ కలలే అవ్వగా, మిషన్ కుట్టుకుంటూ జీవితాన్ని వెళ్లబుచ్చుతున్నాను తల్లీ తండ్రీ లేని మనకు, నీకు నేనూ, నాకు నీవూ తప్ప మరెవ్వరూ లేరు అందునా, నా జీవితం అందమయిన విహంగంలా తుళ్లుతూ ఎగరవలసిన సమయంలో పగిలి ముక్క లయింది జీవచ్ఛవంలా పుట్టిన కారణానికి బ్రతుకుతున్నట్లు బ్రతుకు తున్నాను. నీ ఆనందమే నా ఆనందం అనుకున్నాను తెగి విచ్చలవిడిగా వెద జల్లబడిన నా కోరిక పూసలను నీ జీవితంలో ఏర్చి కూర్చి ఆనందిద్దా మనుకున్నాను. ఉహూఁ " తల అడ్డంగా అటూ యిటూ ఊపింది "భగవంతుడికి మనమీద దయ లేదు .. ఎందుకీ జీవితాలు ఎవ్వరి కోసం బ్రతుకు తున్నాం మనం? "

"అక్కయ్యా!"

"ఒక్కటే చెల్లీ! దుఃఖంలోనూ సంతోషమంటే ఇదే ఇంకా ఆ మూడు ముళ్లు పడలేదు "


# కేశవర్ధని

పొడవుగా, నిగనిగలాడే పట్టులాంటి మృదువైన శిరోజాలకోసం ..

మెత్తని సువాసనగల జుట్టుకోసం

## కేశవర్ధని షాంపూ

వాడి చూడండి

కేశవర్ధని ప్రొడక్ట్స్

ఆర్కాట్ రోడ్, మద్రాసు-600087






డిస్ట్రిబ్యూటర్ [illegible]

''అక్కయ్యా!" అదిరిపడి తలెత్తింది

''నిజమమ్మా! నిజం అదే జరిగి వున్నట్లయితే ఈ నాడు ఈ జరిగిన ఘోరానికి మించినది మరొకటి వుండేది గాదు భావి జీవితమంతా వెన్నెలే కను మరుగవ్వంగా భయంకరమైన చీకటితో చుట్టి వేయబడి వుండేది !'' అన్నది చిన్నగా

తాయారు చాలా సేపటివరకూ మాట్లాడ లేక పోయింది బిగుసుకుపోయి అక్కయ్య మొఖంలోకే చూస్తూ వుండిపోయింది కళాహీనమై తెల్లగా పాలిపోయి నట్లున్న అక్కయ్య మొఖంలోకి చూస్తూ వుండి పోయింది

''హార్లిక్స్ కలుపుకు వస్తాను!'' లేచి నిలబడింది అనూరాధ

త్వరత్వరగా అక్కయ్య చేతిని పట్టు కుంటూ, తలెత్తి సూటిగా ఆమె కళ్లల్లోకి చూస్తూ, ''పెళ్ళయింతరువాతే ఇలా జరిగి వున్నట్లయితే ఏం చేసి వుండే దాన్వి?'' అని అడిగింది మరు క్షణంలోనే తన చూపును విశాలమైన ఆమె నుదుటి మీదకు మార్చగా తన మాటలు తనకే ఓ లోతైన బావిలో నుండి వచ్చినట్లుగా వున్నాయి— చివరి సారిగా తడి గుడ్డను బలమంతా ఉపయోగించి పిండినట్లుగా వున్నది

''అదే నేనంటున్నది '' అనూరాధ అయోమయంగా చెల్లెలి మొఖంలోకి చూస్తూ అన్నది

''అవునక్కయ్యా! నేను చెబుతున్నదీ అదే అప్పుడు నేను ఏం చేసి వుండే దాన్ని?'' కొత్త ఊపిరి మాటలకు బలాన్ని చేకూరుస్తోంది.

అనూరాధకు అంతకంటే విపులంగా ఎలా చెప్పాలో అర్థం కాలేదు కాస్త విసుగ్గా చెల్లెలు మొఖంలోకి చూసింది చేయి విదిలించుకుంటూ, ఇంకా తన మొఖంలోకే తదేకంగా చూస్తున్న చెల్లెలు కళ్ళల్లోకి చూస్తూ, ''నీఖర్మ అనుకొని అనుభవించే దానివి!'' అన్నది కరుకుగా

తాయారు చటుక్కునలేచి కూర్చుంటూ, ''ఇప్పుడూ నేను అదే అనుకుంటు న్నాను!'' అన్నది

''చెల్లీ!''

''అవునక్కయ్యా! అసలు మాకు వివాహం కాలేదనే అనుమానం ఎందుకు వచ్చింది నీకు!''

''అది నిజం కనుక!'' విసురుగా అన్నది అనూరాధ

''హూఁ '' తలను ఓ ఓటికుండలా అటూ యిటూ ఊగించసాగింది ''అక్క య్యా! మనిషి విలువా, మనస్సు విలువా అంతే నన్నమాట ఆయన ఈనాడు ఒక కాలు పోగొట్టుకున్నంతమాత్రాన నన్ను గూడా పోగొట్టుకున్నాడనే అనుకుం టున్నావా? లేదక్కయ్యా ఆయనకు రెండు కాళ్ళూపోయినా ఆయనకు భార్యనే నేను నేను ఆయనను ప్రేమిస్తున్నది ఆయనకాళ్ళను చూచిగాదు మనస్సును చూచి''

"నీ కేమైనా పిచ్చి ఎక్కిందా తాయారూ!" అన్నది వారిస్తున్నట్లుగా— భయం భయంగా చెల్లెలు మొఖంలోకి చూస్తూ

"లేదక్కయ్యా! మనిషిగా పుట్టినందుకు, మనిషిగా బ్రతుకుదా మనుకుంటున్నాను అంతే,"

"ఈ పుట్టుకలూ బ్రతుకులూ—ఈ వేదాంతమంతా ఇవ్వాళ అందంగానే వుంటుంది అనుభవించే నాడు తెలుస్తుంది!" విసురుగా అని, ఒక్కక్షణమాగి కంఠం తగ్గించి, "నేను ఏమిలేనిదాన్నయి ఏడుస్తున్నాను నీవో అవిటివాడిని చేసుకొని అఘోరిద్దువుగాని!" అన్నది

"అవిటివాడే గాని, ఏ(వైనాగాని ఆయనలేందే నేను బ్రతకలేను నేను లేందే ఆయనా బ్రతకలేడు!"

"శని నెత్తిన కూర్చొని స్వారి చేస్తుంటే ఈలాంటి బుద్ధులే పుడుతుంటయి పెద్దదాన్ని గాబట్టి చెప్పాను వింటే సుఖపడతావ్ నీకంటూ మిగిలిన ఈ ఒక్కదాన్నీ సంతోషిస్తాను కాదంటావా, నీవు అఘోరించడమే గాకుండా నిన్ను చూస్తూ నేనూ ఏడుస్తూ పడివుండవలసివస్తుంది ఆలోచించుకొని మరీ అడుగువేయి. నీవేం పసికూనవు గాదు!" రుసరుసలాడుతూ లోపలకు వెళ్లిపోయింది

తాయారు పది నిముషాలవరకూ ఏదో లోయలోకి దొర్లిపోతున్నట్లుగా అక్కవెళ్ళిన వైపుకే చూస్తూ కూర్చుండిపోయింది

ప్రపంచమంతా అంధకార బంధురమవ్వగా దారీ తెన్నూ తెలియని దాన్లా అలాగే శూన్యంలోకి చూస్తూ కూర్చుండిపోయింది — అత్యున్నతమైన మనిషి జన్మను పొందినది మానవత్వమున్న మనిషిగా బ్రతకటానికా? లేక స్వసుఖానికి స్వార్ధంతో రాక్షసుడయ్యేందుకా?

ఈక్షణాన తనూ దూరమయితే ఇక మంగపతికి మిగిలిం దెవ్వరు?

తాయారు త్వరత్వరగా లేచింది, ఇక ఒక్కక్షణంగూడా ఆలశ్యం చేయటానికి వీల్లేదు అన్నట్లుగా లేచింది రెండు చీరెలు రెండు జాకెట్లుతీసి చేతి సంచీలోకుక్కుకున్నది వంకెకు తగిలించివున్న తాళం చెవినితీసి పెద్దపెట్టె మూతతీసింది దానిలో నుంచి చిన్న రేకు డబ్బాతీసి పది పది రూపాయిలనోట్లు లెక్కపెట్టి తీసుకున్నది. గబగబా తల దువ్వుకొని జడవేసుకొని బాత్ రూంలోకి వెళ్ళి మొఖం కడుక్కున్నది

హార్లిక్స్ గ్లాసును చేతికి అందిస్తూ, "అయితే నీవు వెళ్ళడానికే నిర్ణయించుకున్నా వన్నమాట!" అన్నది అనూరాధ

"అవునక్కయ్యా!"

"హూ( " ఒక్క దీర్ఘనిశ్వాసం విడిచింది ఆమె "సరే! పెద్దదాన్ననే గౌరవమే నాకుంచనప్పుడు ఇక చెల్లెలు ఎక్కడ? అక్క ఎక్కడా? ఎవరికి ఎలా రాసిపెట్టివున్నదో కానీయ్!" అగదిలోనుంచి

వెళ్ళిపోయింది — తాయారు చెప్పబోతున్న మాటల్ని గూడా వినిపించుకోకుండా

తాయారు ఇంట్లోనుంచి ఓసంచీతో బయటకు వచ్చేటప్పటికి సరిగ్గా అయిదు గంట లయింది

ఆమె కోసరమే నన్నట్లుగా సుభద్ర ఎదురువచ్చింది

"అయితే నీవు వెళుతున్నావా ఇప్పుడా వూరు?"

"అవును!" అన్నది దృఢంగా

"నీ వయినా చెప్పు సుభద్రా! దాని జీవితాన్ని నిప్పుల్లో పోసుకోవద్దని చెప్పు చెప్పిచెప్పి నా నోరు నొప్పి పుడుతుంది!" లోపలనించి సుభద్రను చూస్తూనే కొత్త ఊపిరితో బయిటకు వచ్చింది అనూరాధ

"బాగా ఆలోచించుకున్నావా, తాయారూ!" సుభద్ర చిన్నగా అడిగింది దగ్గరికల్లావచ్చి చేయి పట్టుకుంటూ

"ఎవరెన్ని చెప్పినా నానిర్ణయాన్ని మార్చుకోవాల్సిన అవసరం నాకు లేదు!" అంటూనే నాలుగడుగులు వేసింది

లోపల అనూరాధ చివరి ఆయుధంగా ఏడ్పును గురిపెట్టి తాయారుమీదకు వదిలిందిగాని అది తాయారు మనస్సును ఏమాత్రం మార్చలేకపోయింది

సుభద్ర తాయారును అనుసరిస్తున్నట్లుగా రెండడుగులు వేసింది తాయారు ఎదురొచ్చిన ఖాళీ రిక్షాను ఆపి ఎక్కి కూర్చున్నది

సుభద్ర చిన్నగానవ్వుతూ' మీఅక్కయ్య



'రాదమ్మ పెళ్ళి' చిత్రంలో హీరో కృష్ణ మావుళ్ళయ్య రామతారకం గారలు నిర్మించిన ఈ చిత్రంలో శారద త్రిపాత్రాభినయం పెద్ద ఆకర్షణ దర్శకుడు దాసరి నారాయణరావు

ఏమైనా అనుకుంటుందేమోనని ఆమెను సమర్థించానుగాని, నీవు చేస్తున్నపనే హాయి ఓ కుంటివాడు, గుడ్డివాడో మొగుడంటూ పడివుంటే మనకింకే దిగులూ లేదు నాలాగానే అంతా స్వేచ్ఛే నీకు ఆల్ ది బెస్ట్!'" నవ్వుతూ చేయూపింది

ఆమె మాటలకు తాయారు చురకత్తిలా చూస్తూ, "సుభద్రా! దేవుడనే వాడంటూ వుంటే, నీవు పురుగులు పడిచస్తావ్ అలా చావాలనిగూడా కోరుకుంటున్నాను!" అన్నది అంతకుమించి మరుమాట ఆమె నోటివెంట పగల్లేదు — క్రోధాగ్నిజ్వాలలతో ఆమె రెండు కళ్ళూ మండిపోతున్నాయి

సుభద్ర ఫక్కున నవ్వేసి, తల ఎగరేసింది!

★